LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# 20 సంవత్సరాల కృషిని జరుపుకుంటున్న
# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గ్రామీణ నేత్ర సంరక్షణా కార్యక్రమం

*2018 ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ సమావేశంతో సమన్వయం*

**హైదరాబాద్, సెప్టెంబర్ 15, 2018:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) సామాజిక నేత్ర సంరక్షణా విభాగమయిన '**గుళ్ళపల్లి ప్రతిభారావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ ఐకేర్)** ఈ సంవత్సరం తన 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నది. సంస్థ ప్రధాన సహకారకులలో ఒకరి పేరుతో నిర్వహించబడుతున్న ఈ కేంద్రం ఎల్విపిఇఐ గ్రామీణ నేత్ర ఆరోగ్య కార్యక్రమాలనన్నింటినీ సమన్వయపరుస్తుంది. సామాజిక ఆరోగ్య పరిశోధన మరియు అనుకూల వాదనలలో నాయకత్వం వహించడమేకాక, ప్రపంచ దేశాలలోని సామాజిక కంటి ఆరోగ్య నిపుణులకు శిక్షణనివ్వడంలో కూడా ఒక ముఖ్య భూమికను నిభాయిస్తున్నది. ఇది అంధత్వ నివారణలో డబల్యూ హెచ్ వో సహకార సంస్థ.

ఈ మైలురాయి, ప్రపంచమంతటిలోని అన్ని నేత్ర సంరక్షణా సంస్థలు, కార్పోరేషన్ల అంతర్జాతీయ కూటమి అయిన ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ (ఐఎపిబి) కౌన్సిల్ సభ్యుల సమావేశం ఏకకాలంలో జరగడం విశేషం. భారతదేశం మరియు దక్షిణ ఆసియా ప్రాంతాలలో జరిగిన పురోభివృద్ధిని జరుపుకునేందుకు దాదాపు 400మంది ప్రతినిధులు పాల్గొంటున్న ఈ కౌన్సిల్ సమావేశాన్ని ఎల్విపిఇఐ నిర్వహిస్తున్నది. కేవలం ఈ ప్రాంతంలోనేకాక, ప్రపంచమంతటిలోనూ కంటి ఆరోగ్యంలో ఎదుర్కొంటున్న సవాళ్ళను కౌన్సిల్ చర్చిస్తున్నది. ఈ ఉత్సవంలో పాల్గొన్న ప్రముఖులలో **కేంద్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ జె పి నడ్డా; తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్ శ్రీ ఇఎస్ఎల్ నరసింహన్; ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్యూహెచ్వో) దక్షిణ ఆసియా ప్రాంతీయ డైరెక్టర్ డా పూనం ఖేత్రపాల్ సింగ్; ఐఎపిబి అధ్యక్షులు శ్రీ బాబ్ మెక్ముల్లన్; ఐఎపిబి ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ పీటర్ హోల్లాండ్; ప్రపంచ ఆరోగ్య సంస్థ, జెనీవానుంచి డా మరియా అలర్కోస్ సీజా మొరెనో మరియు డా ఐవో కోకుర్; మరియు అంతర్జాతీయ ఆప్తల్మాలజీ కౌన్సిల్ గత అధ్యక్షులు ప్రొఫెసర్ హ్యూ టైలర్** ఉన్నారు.

ఐఎపిబి వైవిధ్య కూటమిని ప్రతిబింబిస్తూ కార్యక్రమంలో రోగి భద్రత మరియు చికిత్సా పరిణామాలు (ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలచే), కంటి ఆరోగ్య పెట్టుబడి (ఫ్రెడ్ హోల్లోస్ ఫౌండేషన్ నిపుణులచే), విజయవంతమైన భాగస్వామ్యాల రూపకల్పన మరియు నిర్వహణ (లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నేతృత్వంలో అనుభవాలు మరియు సలహాతో) మరియు పాఠశాల కంటి ఆరోగ్య కార్యక్రమాలకు మార్గదర్శకత్వాలు (బ్రియన్ హోల్డేన్ విజన్ ఇన్స్టిట్యూట్ చే), లింగం మరియు కంటి ఆరోగ్యం, ఆవిర్భవిస్తున్న

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

సాంకేతికతలు, శిక్షణ, స్థిరత్వం, ప్రాథమిక కంటి ఆరోగ్యం మరియు దృష్టిమాంద్య సంరక్షణవంటి అంశాలు చేర్చబడ్డాయి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపకులు మరియు అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు “గత 20 సంవత్సరాలుగా గుళ్ళపల్లి ప్రతిభారావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ది అడ్వాన్స్ మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్ (జిపిఆర్ఐకేర్) సమాజాలను, ముఖ్యంగా నిర్లక్ష్యం చెయ్యబడిన మరియు మారుమూల సమాజాలను చేరుకుంటూ, నాణ్యమైన నేత్ర సంరక్షణను వారికి అందుబాటులోనికి తీసుకువస్తున్నది. మా గ్రామీణ కార్యక్రమాలలో పరీక్షచేసే రోగులలో 70% మందికి, వారి సమస్య క్లిష్టతతో సంబంధంలేకుండా, ఉచితంగా చికిత్సను చేస్తున్నాము. ఈ రోగులలో 90% మంది మారుమూల, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలకు చెందినవారు” అన్నారు.

ఎల్వీపిఇఐ గ్రామీణ నేత్ర సంరక్షణా వ్యవస్థ 18 ద్వితీయశ్రేణి స్థాయి ఆసుపత్రులు మరియు 176 ప్రాథమిక దృష్టి కేంద్రాలు మరియు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిషాలలోని మారుమూల మరియు గిరిజన ప్రాంతాలలో వివిధ సామాజిక పరీక్షా కార్యక్రమాలను కలిగి ఉన్నది. ఇవి ఈ ప్రాంతాలలో 22 జిల్లాలలో 10,000 గ్రామాలను ఆవరిస్తూ 1.5 నుంచి 2 కోట్ల ప్రజలకు నేరుగా సమగ్ర, అత్యధిక నాణ్యతగల కంటి సంరక్షణను అందిస్తున్నాయి. అనేక ద్వితీయశ్రేణి కేంద్రాలు ఇప్పుడు కార్నియా మార్పిడి, మెల్లకన్ను, ఆక్యులోప్లాస్టీ వంటి సంక్లిష్టమైన శస్త్రచికిత్సా నేత్ర సంరక్షణను రోగులకు అందించగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. టెలి-కన్సల్టేషన్స్ మరియు టెలి-ఆప్తల్మాలజీ ద్వారా సాంకేతిక వితరణ సమాజానికి నాణ్యతగల కంటి సంరక్షణను మరింత అందుబాటులోనికి తీసుకురావడానికి దోహదపడింది. కంటి ఆరోగ్య సిబ్బంది సామాజిక కంటి ఆరోగ్యంలో స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక శిక్షణా కార్యక్రమాలద్వారా శిక్షణ పొందుతున్నారు. వారిని స్థానిక సముదాయాలనుంచి ఎంపికచేస్తున్నారు. ఈ నేత్ర సంరక్షణ పిరమిడ్ నమూనా ప్రపంచంలో అత్యంత విజయవంతమైన నమూనాలలో ఒకటి అయింది.

తన అనుభవాలను పంచుకుంటూ **జిపిఆర్ఐకేర్ డైరెక్టర్ డా రోహిత్ ఖన్నా** “గతిశీల పాలన, ప్రేరితమైన బృందాలు, అత్యాధునిక సాంకేతికత మరియు సరైన స్థానంలో సరైనవారితో పరిపూర్ణమైన జిపిఆర్ఐకేర్ ఎల్వీపిఇఐలో ఒక సమర్థవంతమైన నేత్ర ఆరోగ్య సంరక్షణ సేవలనందించే విభాగంగా పరిణామం చెందింది. దీనిని సంభవం చేయడానికి తమ అపార మద్దతునందించిన మా దాతలకు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలకు మేము సర్వదా ఋణపడి ఉంటాము. భవిష్యత్తులోకి అడుగుపెడుతున్న సమయంలో, ఎవ్వరికీ కంటి సంరక్షణ నిరాకరించకూడదు మరియు ప్రతివారూ తమ దృష్టి హక్కు అధికారాన్ని పొందేటట్లు చూడాలనే మా ప్రణాళిక మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నది” అన్నారు.

LV Prasad Eye Institute

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిపిఆర్ఐకేర్ 20 సంవత్సరాలపై తీసిన ఒక లఘు చిత్రం "ఎన్హాన్సింగ్ విజన్, ఎన్రాచ్టింగ్ లైవ్స్" మరియు జిపిఆర్ఐకేర్ ఇన్ని సంవత్సరాల ప్రయాణాన్ని క్రోడీకరించిన ఒక అభినందన పుస్తకం "రీచింగ్ ఔట్" విడుదల చేసారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1987 సంవత్సరంలో హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 18 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 176 దృష్టి కేంద్రాలున్నాయి. మరింత సమాచారానికి సంస్థ వెబ్ సైట్ , www.lvpei.org చూడండి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 30612371; Mobile: +91 98491 71895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org